
# ప్రవక్తలు దేవుని సందేశాన్ని ప్రకటించారు

పిల్లలకు బోధించేవారు P9bని చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, నిన్ను గూర్చి మరియు మాపట్ల నీకున్న ప్రణాళికలను గూర్చి, మెస్సయ్యా రాకడను గూర్చి ప్రకటించిన ప్రవక్తల నుండి నేర్చుకోవడానికి సహాయం చేయండి.

**1. పాతనిబంధనలోని ప్రవచన గ్రంథాలను గూర్చి బోధించడానికి సిద్ధపడండి.**




పై పటంలో గీతలు గీయబడిన భాగం ప్రవక్తలు తమ గ్రంథాలను రచించిన కాలాన్ని సూచిస్తుంది. అది సుమారుగా క్రీ.పూ. 835 మరియు 400 సంవత్సరాల మధ్యకాలం.

యెషయా 6:1-8లో క్రింది విషయాలు కనుగొనండి.

- దేవుని దర్శనం చూడడంలో ఒక ప్రవక్త స్పందన (1-5 వచనాలు)
- దేవుడతనికి ఏ విధంగా నిశ్చయత కలిగించాడు (6:7 వచనాలు)
- యెషయా ఏం చేయడానికి ముందుకొచ్చాడు. (8 వచనం)

### నిర్వచనాలు

**ప్రవక్త :** పాత నిబంధన కాలంలో దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు పరిశుద్ధాత్మచేత ప్రేరేపించబడిన "పరిశుద్ధుల"చేత సందేశాలు పంపేవాడు. 2 పేతురు 1:21.

**ప్రవచనం :** పాపం నుండి తమ మనసులు తిప్పుకొని ఆయనకు లోబడాలని దేవుని ప్రజలకు దేవుని ప్రవక్తలు పిలుపునిచ్చారు. వారెందుకు శ్రమలననుభవిస్తున్నారో వారికి నిరీక్షణ మరియు ఆదరణ ఏ విధంగా లభిస్తుందో ప్రవక్తలు వివరించారు. రాబోయే తీర్పును గూర్చి హెచ్చరించారు. మరియు సంపూర్ణమైన న్యాయంతో పరిపాలించగల రాజు వస్తాడని వాగ్దానం చేశారు. ఆయనే మెస్సయ్యా.

**జరుగబోయే దానిని ముందుగా చెప్పుట :** దేవుని ప్రవక్తలు కొన్నిసార్లు అప్పటి వరకింకా జరగని విషయాలను గూర్చి ముందే చెప్పారు. వారు ఆ విధమైన భవిష్యవాణిని 4 రకాలుగా చెప్పారు. 1. కొన్ని విషయాలు వారి జీవితకాలంలోనే జరిగాయి. 2. కొన్ని విషయాలు వారు చనిపోయిన వెంటనే జరిగాయి. 3. కొన్ని విషయాలు సుమారుగా 100 సంవత్సరాల తర్వాత జరిగాయి. 4. మరికొన్ని విషయాలు ఇప్పటికింకా నెరవేరలేదు యెషయా 42:8-9.

**నిజమైన ప్రవక్తలు :** నిజమైన ప్రవక్తలందరు హెబ్రీయులే అంటే యూదులు. ఏవైనా విషయాలు జరుగుతాయని వారు చెప్పితే అవి జరిగాయి. కొంత మంది ఉత్తర ప్రాంతంలోని ఇశ్రాయేలీయులకు ప్రకటిస్తే మరికొంత మంది యూదా అనబడే దక్షిణ ప్రాంతంలోని వారికి ప్రకటించారు. కొంతమంది యోనావలె ఇతర దేశాలకు ప్రకటించారు. ద్వితీ. 18:17-21.

**అబద్ధ ప్రవక్తలు :** యెహోవా కాక ఇతర దేవతల పక్షాన అబద్ధ ప్రవక్తలు మాట్లాడారు. మరియు ఇతర దేవతలను పూజించి దేవుని ధర్మశాస్త్రాన్ని అతిక్రమించమని వారు ప్రజలను పురికొల్పారు. ద్వితీ. 13:1-4.

### పాత నిబంధనలోని ప్రవచన గ్రంథాల సంక్షిప్త వివరణ

మోషే మాత్రమేకాక మరి 17గురు పాతనిబంధన ప్రవక్తలు వ్రాసిన గ్రంథాలు బైబిల్‌లో భాగమయ్యాయి. మెస్సయ్యా అయిన యేసు రావడానికి ఎన్ని సంవత్సరాల ముందు వారు ప్రకటించారో క్రింద ఇవ్వబడిన తేదీలు వివరిస్తాయి.

**క్రీ.పూ. 835 సం॥ :** యోవేలు ప్రవక్త, ఇశ్రాయేలు మీద మిడతల దండు దాడి చేస్తుందని ప్రవచించాడు. మరియు పశ్చాత్తాపపడమని ప్రజలకు పిలుపునిచ్చాడు. యోవేలు గ్రంథం నుండి 2:28–32 వచనాలను పేతురు ఎలా ఎత్తి చెప్పాడో అ॥కా॥ 2:16–21లో చూడండి.

**783 – 753 సం॥ :** అన్యులైన నీనెవే వారిని పశ్చాత్తాపపడమని యోనా ప్రవక్త పిలుపునిచ్చాడు. యోనా 1:17ను యేసు ఎలా జ్ఞాపకం చేశాడో మత్తయి 12:40–41లో చూడండి.

**760 – 750 సం॥ :** ఇశ్రాయేలు పతనం మరియు నిరీక్షణాస్పదం గూర్చి ఆమోసు ప్రకటించాడు.

**755 – 710 సం॥ :** హోషేయా ప్రవక్త ఇశ్రాయేలీయుల అవిశ్వాస్యాన్ని గూర్చి మరియు భవిష్యత్తులో కలుగబోయే విడుదలను గూర్చి ప్రకటించాడు.

**740 – 680 సం॥ :** యూదా వారు రక్షణ నిమిత్తం దేవుని యందే విశ్వాసముంచాలని మరియు రాబోయే మెస్సయ్యా కొరకు ఎదురు చూడాలని యెషయా ప్రకటించాడు. యెషయా 53:7–8ను ఫిలిప్పు ఎలా జ్ఞాపకం చేశాడో అ॥కా॥ 9:30–35లో చూడండి.

**739 – 686 సం॥ :** రాబోయే తీర్పును గూర్చి యూదా వారిని మరియు ఇశ్రాయేలీయులను మీకా ప్రవక్త హెచ్చరించాడు.మరియు వారికి నిరీక్షణను ప్రకటించాడు. మీకా 7:6ను యేసు ఎలా ఎత్తి చెప్పాడో మత్తయి 10:35–39లో చూడండి.

**664 – 612 సం॥ :** యూదా మరియు నీనెవే వారికి తీర్పును మరియు శుభవార్తను నహూము ప్రకటించాడు. నహూము 1:15ను పౌలు ఎలా జ్ఞాపకం చేశాడో రోమా 10:15లో చూడండి.

**640 – 628 సం॥ :** దేవుని తీర్పును, జరగబోయే మహాదినాన్ని గూర్చి జెఫన్యా ప్రకటించాడు. ప్రజలు సత్యమే మాట్లాడాలని పిలుపునిచ్చాడు. జెఫన్యా 3:13లోని మాటలను యోహాను ఎలా ఉపయోగించాడో ప్రకటన 14:5లో చూడండి.

**626 – 580 సం॥ :** రాబోయే నిర్బంధం గూర్చి యిర్మియా యూదా వారిని హెచ్చరించాడు. తమ శత్రువులకు లొంగి పొమ్మని చెప్తూ ఒక క్రొత్త నిబంధనను వాగ్దానం చేశాడు. యిర్మియా 31:31–34లో యిర్మియా క్రొత్త నిబంధనను గూర్చి చెప్పిన మాటలను హెబ్రీ 8:7–13లో చూడండి.

**609 – 597 సం॥ :** యూదా మరియు నీనెవే వారిపై దేవుని తీర్పును హబక్కూకు ప్రకటించాడు. ప్రజలను విశ్వాసంలో నిలవమని బోధించాడు. పౌలు హబక్కూకు 2:4ను ఎలా జ్ఞాపకం చేశాడో గలతి 3:11లో చూడండి.

**605 – 530 సం॥ :** అన్య దేశాలను గూర్చి దానియేలు ప్రవక్త దర్శనాలు చూశాడు మరియు వ్రాసాడు.భవిష్యత్తులో విశ్వాసుల పునరుత్థానం గూర్చి చెప్పాడు. యేసు తన రెండవ రాకడను గూర్చి దానియేలు 7:13లో వ్రాయబడిన విషయాన్ని ఏ విధంగా జ్ఞాపకం చేశాడో లూకా 21:25–28లో చూడండి.

**587 – 565 సం॥ :** యూదా జనాంగం తమ దేశానికి తిరిగి రావడం గూర్చిన దర్శనాలను మరియు తమ దేవాలయాన్ని తిరిగి నిర్మించుకోవడం గూర్చి యెహెజ్కేలు ప్రవచించాడు. యెహెజ్కేలు 20:34, 41 మరియు 37:27ను పౌలు ఎలా తిరిగి చెప్పాడో 2 కొరింథీ 6:16–18లో చూడండి.

**586 – 584 సం॥ :** యెరూషలేం పైకి రాబోయే నాశనాన్ని విలాపవాక్యముల గ్రంథం వివరిస్తుంది. సిలువమీద ఉన్న యేసుకు విలాప వాక్యములు 2:15లోని వాక్యం ఏ విధంగా వర్తిస్తుందో మార్కు 15:29–30లో చూడండి.

**586 సం॥ :** ఓబద్యా ప్రవక్త ఏదోముకు వ్యతిరేకంగా ఇశ్రాయేలు విజయం గూర్చి ప్రవచించాడు. ఓబద్యా 1:21లోని వాక్యం యొక్క అంతిమ నెరవేర్పు ప్రకటన 11:15లో చూడండి.

**520 – 519 సం॥ :** మెస్సయ్యా అనబడే భవిష్యత్తులోని రాజును గూర్చి అనేక వివరాలను జెకర్యా ప్రవక్త

ముందుగానే చెప్పాడు. జెకర్యా9:9ని యేసు ఎలా నెరవేర్చాడో మత్తయి 21:4-6లో చూడండి.

**520 సం॥ :** తమ దేవాలయాన్ని తిరిగి నిర్మించుకోమని యూదా వారిని కోరిన ప్రవక్తయైన హగ్గయి, భవిష్యత్తులో ఆశీర్వాదాలను వాగ్దానం చేశాడు. హగ్గయి 2:6 ఏ విధంగా నెరవేరిందో హెబ్రీ 1:26-29లో చూడండి.

**430 - 400 సం॥ :** పాత నిబంధన ప్రవక్తలలో చివరివాడు మలాకీ. మలాకీ 3:1లోని వాక్యాన్ని యేసు బాప్తీస్మమిచ్చే యోహానుకు ఎలా అన్వయించాడో మత్తయి 11:10-11లో చూడండి.

**క్రొత్త నిబంధన ప్రవక్తలు :** దేవుడు ప్రతి క్రైస్తవ సంఘానికి “అపొస్తలులను, ప్రవక్తలను, సువార్తికులను, కాపరులను మరియు బోధకులను ఇస్తాడు” ఎఫెసి 4:11. క్రైస్తవ ప్రవక్తలు కొత్త వాక్యాన్ని వ్రాయరు. కాని క్రైస్తవులు ఇతరులకు సహాయపడగల వివిధ మార్గాలను వారు ప్రవచిస్తారు. (అ.కా. 11:27-30) ప్రవచించే వారెవరైనా ఇతరులను బలపర్చి, ప్రోత్సహించి ఆదరించడానికి మాట్లాడతారు. (1 కొరింథీ. 14:3) క్రైస్తవులందరు ఒకరితో ఒకరు ప్రవచించవచ్చు (1 కొరింథీ. 14:24).

## 2. మీ జతపనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకోండి :

బైబిల్‌ను అధ్యయనం చేయడం ఇష్టపడే విశ్వాసులకు ఒక ప్రవచన గ్రంథం చదవమని చెప్పండి. ఈ పాఠం మొదటి భాగం నుండి వారు చదవాలనుకున్న గ్రంథం వ్రాసిన ప్రవక్తను గూర్చి వివరాలు చెప్పండి. వారు గ్రంథాన్ని అధ్యయనం చేసిన తర్వాత దానిలోని ముఖ్యాంశాలను మరియు ప్రధాన సారాంశాన్ని ఇతర విశ్వాసులకు చెప్పమని ప్రోత్సహించండి.

మీ ప్రాంతంలోని క్రైస్తవేతరులలో ఒకవేళ స్థానికంగా ఎవరైనా గురువు లేదా ప్రవక్త ఉన్నట్టయితే వారితో మీ వద్ద ప్రాచీన ప్రవక్తలు వ్రాసిన గ్రంథాలున్నాయని చెప్పండి. ఒకవేళ వారు ఆసక్తిని ప్రదర్శిస్తే బైబిల్ ఎక్కడ దొరుకుతుందో చెప్పండి దానిలోని గ్రంథాలను గూర్చి వివరాలు చెప్పండి.

## 3. మీ తోటి పనివారితో కలిసి ఆరాధన కొరకు కార్యక్రమాలను రూపొందించుకోండి :

దేవుడు ప్రవక్తయైన యెషయాను ఎలా పంపిచాడో చదివి చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

బైబిల్‌లోని ప్రవచన గ్రంథాన్ని అధ్యయనం చేయడం ద్వారా తమను దేవుడు ఏ విధంగా ఆశీర్వదించాడో విశ్వాసులు చెప్పాలి.

ప్రవచనం యొక్క నేపథ్యాన్ని మరియు నిర్వచనాన్ని వివరించండి (పాఠంలోని మొదటి భాగం ఆధారంగా)

ప్రవచన గ్రంథాలలోని ముఖ్యాంశాలను సమీక్షించండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న అంశాలను పెద్దల ముందు ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యెషయా 56:5 చదివి, యేసు యొక్క బలియాగాన్ని ప్రాచీన ప్రవక్తలు ముందే ప్రవచించారని వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగాచేరి ప్రవచనం ఎలా నెరవేరిందో చర్చించి ఒకరి కోసం ఒకరు ప్రార్థించండి.

అందరూ కలిసి అపొస్తలుల కార్యములు 26:22 కంఠస్థం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net